# యువత క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలి

**- క్రీడలతో యువకులు మానసికంగా దృఢంగా ఎదుగుతారు**



**తాడ్వాయి జనవరి 15( ప్రజా జ్యోతి)** చిట్యాల గ్రామం క్రీడా ప్రాంగణంలో యువత సంక్రాంతి పండగ సందర్భంగా ప్రీమియర్ లీగల్ క్రికెట్ అడరు. మంగళవారం సీజన్ వన్ సందర్భంగా 6 జట్లు పాల్గొన్నాయి. ఆరు జట్లలో రెండు గెలిచాయి. ఫస్ట్ ప్రైస్ డ్రింకర్ టీం, సెకండ్ ప్రైజ్ వాయిసేన, బుధవారం సీజన్ 2 లో ఫస్ట్ ప్రైస్ డ్రింకర్ టీం, సెకండ్ ప్రైస్ సూపర్ కింగ్స్ టీం గెలిచాయి. యువత క్రీడల్లో ప్రాధాన్యత ఇవ్వాలని. ఆటలతో మానసికంగా దృఢంగా యువకులు ఉండగలుగుతారని గ్రామ ప్రజలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువత గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజా జ్యోతి

ప్రతి అక్షరం - ప్రజల కోసం

కామారెడ్డి

గురువారం 16 జనవరి 2025 www.prajajyothinews.com పేజీలు :04


## వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల స్థానంలో..

# విత్తనోత్పత్తి క్షేత్రమా, కృషి విజ్ఞానక కేంద్రమా ?

**- విద్యార్థులు లేక మూత పడ్డ వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల**




**నాగిరెడ్డి పేట్,జనవరి15(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డి పేట్ మండలం మాలుతుమ్మెద విత్తనోత్పత్తి క్షేత్రంలోని వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలను మూసివేసారు. వ్యవసాయ కళాశాలలో అడ్మిషన్లు పూర్తి స్థాయిలో లేకపోవడంతో అలాగే కళాశాలలో హాస్టల్ సదుపాయం సక్రమంగా లేదన్న కారణంతో విద్యార్థులను ఈ కళాశాల ఇది వరకే సెకండియర్విద్యార్థులను సిద్ధిపేట జిల్లాలోని తోర్నాల కళాశాలకు తరలించారు. ఇక ఫస్టియర్ విద్యార్థులకు ఈ నెల 6 వ తేదీ వరకు పరీక్షలు నిర్వహించి అదే రోజు ఈ కళాశాల నుండి తోర్నాల కు తరలించారు. దీంతో ఈ వ్యవసాయ కళాశాలలో విద్యార్థులు లేక కళాశాలను మూసివేశారు. కళాశాలలో కేవలం ఒక ప్రిన్సిపాల్ తో పాటు మరొక సిబ్బంది మాత్రమే ఉన్నారు.

**ప్రత్యామ్నాయ మార్గాలు ఏర్పాటు**

పాలిటెక్నిక్ కళాశాలలో విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉండడం, దీనికి తోడు హాస్టల్ లో మౌలిక వసతులు సరిగా లేక పోవడం వల్ల విద్యార్థులకు ప్రత్యామ్నాయంగా సిద్ధిపేట జిల్లా తోర్నాల కళాశాలకు తరలించినట్టు అధికారులు తెలిపారు. ప్రొఫెస్సర్ జయ శంకర్ తెలంగాణ అగ్రికల్చర్ యూనివర్సిటీ అధికారుల జారీ చేసిన ఉత్తర్వుల మేరకు విద్యార్థులను తరలించినట్టు తెలిసింది. గత నవంబర్ నెలలో నిర్వహించిన యూనివర్సిటీ కౌన్సిల్ సమావేశంలో తీర్మానించి ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిసింది. మాల్తుమ్మెద కళాశాలతో పాటుగా సిరిసిల్ల,బసంతపూర్ లో గల వ్యవసాయ కళాశాల విద్యార్థులను కూడా సిద్ధిపేట జిల్లా తోర్నాల కు తరలించినట్టు అధికారులు పేర్కొన్నారు

**కళాశాల స్థానంలో విత్తనోత్పత్తిక్షేత్రమా,కృషి విజ్ఞాన కేంద్రం ఏర్పాటు?**


నాగిరెడ్డి పేట్ మండలంలోని మాలుతుమ్మెద శివారులోని వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలలో కృషి విజ్ఞాన కేంద్రం ఏర్పాటు చేయనున్నట్టు తెలిసింది. ఇక్కడ ఉన్న వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలను విద్యార్థుల సంఖ్య అనగా అడ్మిషన్లు తక్కువగా ఉన్నాయని, హాస్టల్లో మౌలిక వసతులు లేవన్న కారణంగా ఇక్కడి విద్యార్థులను తొర్ణాలకు తరలించారు దీంతో కళాశాల ను మూసివేసిన విషయం తెలిసిందే. అయితే అదే కళాశాల లో విత్తనోత్పత్తి క్షేత్రంగా అభివృద్ధి చేయడంతో పాటు కేంద్ర ప్రభుత్వం ఆధీనంలోని కృషి విజ్ఞాన కేంద్రం ఏర్పాటు అవుతున్నట్టు సమాచారం . విత్తనోత్పత్తి క్షేత్రంగా ఏర్పాటు చేయడానికి అనువైన భూములులుండడంతో విత్తనోత్పత్తి క్షేత్రానికి చెందిన వేలాది ఎకరాల భూములు కూడ అందుబాటులో ఉన్నాయి. దీంతో ఇక్కడ పాలిటెక్నిక్ కళాశాలలో కెవికె ఏర్పాటు చేయనున్నట్టు తెలిసింది. మూతబడ్డ కళాశాలో విత్తనోత్పత్తి క్షేత్రంగా కానీ కృషి విజ్ఞాన కేంద్రం ఏర్పాటు అవుతే మండల ప్రజలకు ఎంతో ఉపయోగంగా ఉంటుంది.

# విద్యుత్ స్థంబాలు తెచ్చారు... వేయడం మరిచారు!

**- ఇది విద్యుత్ అధికారుల తీరు..?**

**-విద్యుత్ అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నగ్రామస్థులు**

**తాడ్వాయి జనవరి 15(ప్రజా జ్యోతి)**తాడ్వాయి మండలం చి ట్యాల గ్రామంలో గత కొంత కాల ంగా పెద్దమ్మ టెంపుల్ వద్ద విద్యుత్ స్తంభం చెడిపోయిందని విద్యుత్ అధికారులకు ఎన్నిసార్లు విన్నవి ంచిన పట్టించుకో వడం లేదని తెలిపారు గ్రామస్థులు తెలిపా రు. ఈ స్థంబాల సమస్యపై విద్యుత్ అధికారులకు తెలుపగా విద్యుత్ స్తంభం తెచ్చి వేశారు. కానీ స్తంభానికి బదులుగా నూతన స్థంబాలు అమర్చడం లేదని అక్కడ ఉన్న విద్యుత్ స్థంబాలు ఎప్పుడు విరిగి పోయి పడిపోతాయేమోనని భయంగా ఉందని వారు వాపోయారు ఇది విద్యుత్ అధికారుల నిర్లక్ష్యమేనని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పాడైన విద్యుత్ స్తంభంకు బదులు నూతన స్థంబాలు వేయాలని కోరుతున్నాం





# కబడ్డీ,క్రికెట్ విజేతలకు నగదు అందజేత

**-అందజేసిన గ్రామ మాజీ ఉపసర్పంచ్**



**నాగిరెడ్డిపేట్,జనవరి15(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట్ మండలంలోని పల్లె బొగుడ తండా గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించిన కబడ్డీ ,క్రికెట్ టోర్నమెంట్ లో భాగంగా గెలుపొందిన జట్లకు గ్రామా మాజీ ఉప సర్పంచ్ నగదు అందజేసినట్లు నిర్వాహకులు తెలిపారు. పల్లె బొగుడ తండా మాజీ ఉపసర్పంచ్ ధనావత్ శంకర్ నాయక్ కబడ్డీ విజేతలకు రూ 3000/-,క్రికెట్ లోని విజేతలకు రూ 2000/- అందజేసినట్లు వారు తెలిపారు.

## ప్రభుత్వపథకాలపై శిక్షణ కార్యక్రమం



**తాడ్వాయి జనవరి 15 (ప్రజా జ్యోతి)** తాడ్వాయి మండలంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో కొత్త రేషన్ కార్డులు ఇందిరమ్మ ఆత్మీయ రైతు భరోసా పథకాల దరఖాస్తుల స్వీకరణ పరిశీలనపై పంచాయతీ కార్యదర్శులకు అంగన్వాడీ టీచర్లకు ఆశ వర్కర్లకు పంచాయతీ సిబ్బందికి శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మండల తహసిల్దార్, మండల పంచాయతీ అధికారి , మండల వ్యవసాయ అధికారి ,రెవెన్యూ ఇన్స్పెక్టర్ ,మండల పరిషత్ సిబ్బంది,కార్యదర్శులు అంగన్వాడి టీచర్లు ఆశ వర్కర్లు అగ్రికల్చర్ ఎక్స్టెన్షన్ సిబ్బంది పాల్గొన్నారు.

## మున్నూరు కాపు నూతన క్యాలెండర్ ఆవిష్కరణ





**రామారెడ్డి జనవరి 15 (ప్రజాజ్యోతి)** రామారెడ్డి మండల మున్నూరు కాపు నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ బుధవారంకామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన అధ్యక్షులు కొమ్మిరెడ్డి పెద్ద నారాయణ,కల్కి శ్రీధర్ ఆధ్వర్యంలో రామారెడ్డి మండల అధ్యక్షులు కడెం శ్రీకాంత్,ప్రధాన కార్యదర్శి కాలహనుమాన్లు,కోశాధికారి,దప్పురి స్వామి,ప్రచార కార్యదర్శి బండి లింగం,గౌరవ అధ్యక్షులు పైడాకుల కృష్ణ,మండల యూత్ అధ్యక్షులు నేరెళ్ల నాగరాజు,బండారుచంద్రశేఖర్,ఎంబరిశంకర్, ల్యాగల మహిపాల్, నేరెళ్ల రాజు, కడెం రమేష్, కె.రాజేందర్, ఆయా గ్రామాల సంఘ సభ్యులు తదితరులు నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు.

## మాల్తుమ్మెద క్రికెట్ ప్రీమిర్ లీగ్ విజేత గా పద్మశాలి జట్టు



**నాగిరెడ్డి పేట్,జనవరి15(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట్ మండలంలోని మాల్తుమ్మెద గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరిఫ్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ బుధవారంతో ముగిసింది. ఈ టోర్నమెంట్లో గ్రామానికి చెందిన 7 జట్లు పాల్గొన్నాయని అందులో పద్మశాలి లయన్స్ జట్టు విజేతగా నిలిచింది. రెండవ విజేత గా టైగర్ వారియర్స్ నిలిచిందని నిర్వాహకులు తెలిపారు. విజేత గా నిలిచినా జట్లకు షీల్డ్ ని అందజేసినట్లు వారు తెలిపారు.సంక్రాంతి పండుగ సందర్భంగా ఈ టోర్నమెంట్ నిర్వహించి క్రీడాకారులకు ప్రోత్సహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరిఫ్ కి క్రీడాకారులు,గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.

# క్రీడల్లో గెలుపోటములను సమానంగా స్వీకరించాలి

### -కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీధర్ గౌడ్





**నాగిరెడ్డి పేట్,జనవరి15(ప్రజాజ్యోతి):** క్రీడాకారులు క్రీడల్లో గెలుపోటములను సమానంగా స్వీకరించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీధర్ గౌడ్ అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమంలో మండల నాయకులతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ టోర్నమెంట్‌లో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 12 జట్టులు ఉత్సాహంగా పాల్గొన్నాయని. విద్యార్థి దశ నుంచే క్రీడల పట్ల ఆసక్తిని పెంచుకుని రాణిస్తే, భవిష్యత్‌లో మంచి అవకాశాలు ఉంటాయన్నారు. నాలుగు రోజుల పాటు కొనసాగిన మండల స్థాయి క్రికెట్ పోటీలు మంగళవారం ముగిశాయి. ఫైనల్ మ్యాచ్ పోచారం -జానకంపల్లి తండా జట్ల మధ్య పోటీ జరిగింది.రెండు జట్లమధ్యపోటీ హోరహోరిగా సాగింది ఈ హెూరాహెూరి పోటీలో పోచారం జట్టు విజయం సాధించింది.జానకంపల్లి తండా జట్టు రెండో విజేతగా నిలిచింది విజేతలైన జట్లకు నగదుతో పాటు ట్రోఫీలు అందజేశారు.మొదటి బహుమతి పోచారం జట్టుకు రూ.7777/- రెండవ బహుమతి జానకంపల్లి తండా జట్టుకు రూ.5555/- నగదును అందజేశారు.పోటీల్లో మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ మరియు మ్యాన్ ఆఫ్ ద సిరీస్‌గా పోచారం జట్టుకు చెందిన సంకేర్థన్ నిలిచారు.సంకేర్థన్ కు ట్రోఫీని ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత -వెంకట్ రాంరెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత -వెంకట్ రాంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు విఠల్ రెడ్డి,నర్సింహా రెడ్డి,సుధాకర్, ఏఎంసీ డైరెక్టర్ నగేష్, మైనారిటీ ప్రెసిడెంట్ ఇమామ్,ఎల్లారెడ్డి నియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షులు గులాం హుస్సేన్,మండల యూత్ అధ్యక్షులు శ్రీరామ్ గౌడ్,నాయకులు మురళి గౌడ్,ఫారుక్,సాయగౌడ్,కిష్టాఫర్,వసురం,షాహీద్ పాషా,మధు,రవి గౌడ్ భాషుమియా,కిష్టయ్య,సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి ప్రభుత్వ సంక్షేమ పథకాలపై సర్వే





**నాగిరెడ్డి పేట్,జనవరి15(ప్రజాజ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,నూతన రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు, నాలుగు సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండాలని ఎంపీడీఓ ప్రభాకర్ చారి,తహశీల్దార్ శ్రీనివాస్ రావు లు అన్నారు.బుధవారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆయా గ్రామాల పంచాయితీ కార్యదర్శులకు నాలుగు సంక్షేమ పథకాల విధివిధానాలపై శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల వంటి కీలకమైన నాలుగు సంక్షేమ పథకాల అమలును జనవరి 26న ప్రారంభించనున్న నేపథ్యంలో ఈ నెల 16 నుంచి 20 వరకు చేపట్టే క్షేత్రస్థాయి సర్వేలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా అత్యంత జాగ్రత్తగా ఈ ప్రక్రియను సజావుగా పూర్తి చేసి 21 నుంచి 24 వరకు గ్రామ సభలను పక్కాగా నిర్వహించాలనన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద భూమి లేని వ్యవసాయ కూలి కుటుంబానికి రూ. 12,000 నగదు సాయం అందించనున్న నేపథ్యంలో కుటుంబంలో గుంట భూమి లేని కుటుంబాన్ని ఉపాధి హామీ పని దినాల ప్రకారం గుర్తించాలని కొత్త ఆహార భద్రత కార్డులు (రేషన్ కార్డు) పథకంలో భాగంగా దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న వారికి ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు. ఇటీవల నిర్వహించిన కుల గణన సర్వే ఆధారంగా తయారు చేసిన రేషన్ కార్డులు లేని పేద కుటుంబాల జాబితా ప్రకారం ఒక వ్యక్తికి ఒకటే రేషన్ కార్డు ఉండాలని వార్షిక ఆదాయం 1.50 లక్షల ఉండే విధంగా పారదర్శకంగా అర్హులైన లబ్ధిదారులను గుర్తించి అందుకు సంబందించిన ఫీల్డ్ వెరిఫికేషన్ ఫామ్ లో వివరాలను తప్పులు లేకుండా గుర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్ధార్ రాజేశ్వర్,ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# కనుమ రోజు చిన్నారుల వంటలు కనువిందు



**రామారెడ్డి జనవరి 15 (ప్రజాజ్యోతి)** సంక్రాంతి పురస్కరించుకొని సరదాగా చిన్నారులు పతంగులు, ఆటపాటలతో అంగరంగ వైభవంగా సంతోషంగా సెలవులను కుటుంబ సభ్యుల సమేతంగా గడుపుతుంటారు. ఈ సంక్రాంతి సందర్భంగా కనుమ రోజు పురస్కరించుకొని చిన్నారులు చిన్న చిన్న బొమ్మరిల్లులు కట్టుకొని అందులో పిండి వంటలు, పరమాన్నం, ఆచర సాంప్రదాయబద్ధంగా వండి కుటుంబ సభ్యులకు తోటి చిన్న పిల్లలకి వడ్డిస్తుంటారు. ఈ సంతోషం చిన్నపిల్లలలో మర్చిపోని అనుభూతి. వ్యక్తం చేయడంలో కుటుంబ సభ్యులు చిన్నపిల్లలు ఆనందాన్ని వ్యక్తం చేస్తారు.

